హంద్రీ-నీవా పనులకు రూ.1,323.75 కోట్లు

•భూ సేకరణ చెరువులను నింపాలని ఆదేశం
•సింగిల్ ప్యాకేజీగా పనులు చేపట్టేలా ప్రతిపాదన
•రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



అమరావతి, ఆంధ్రప్రభ : హంద్రీ-నీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) ఫేజ్-2లో మిగిలిన మెయిన్ కెనాల్, సీసీ లైనింగ్, నీవా బ్రాంచ్ కెనాల్ పనుల పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,323.75 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేయడంపై రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో మెయిన్ కెనాల్ పనులు, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో నీవా బ్రాంచ్ కెనాల్ పనులకు ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలోనే సుమారు రూ.350 కోట్ల విలువైన పనులు చేపట్టే అవకాశం ఉందన్నారు. మిగిలిన మెయిన్ కెనాల్ పనులను ఒకే ప్యాకేజీగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పనులు పూర్తయితే హెచ్ఎన్ఎస్ఎస్ పూర్తి సామర్థంతో పనిచేసి కేవీ పల్లి, గాలివీడు, చిన్నమండెం, సంబేపల్లి, రాయచోటి, పీలేరు, చిత్తూరు ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు మరింత సమర్థంగా అందుతుందని మంత్రి తెలిపారు. అలాగే ఖాళీ చెరువులను నింపడంతో పాటు శ్రీనివాసపురం, అడవిపల్లి రిజర్వాయర్ల అనుసంధానానికి కూడా ఈ పనులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు తాగునీరు, సాగునీటి భద్రత కల్పించడంలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లు వేగవంతం

• రైతులకు మెరుగైన ధర దక్కేలా చర్యలు •పొగాకు బోర్డు ఉన్నతాధికారులకు సూచన
•మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, ఆంధ్రప్రభ : ఎఫ్‌సీవీ పొగాకు వేలాలు, కొనుగోళ్ల తాజా పరిస్థితిపై మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పొగాకు బోర్డు సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కొనుగోళ్ల వేగం పెరగడం, నో-బిడ్ శాతం క్రమంగా తగ్గుతుండటం సాను కూల పరిణామమని పేర్కొన్న మంత్రి, ఇదే వేగా న్ని కొనసాగిస్తూ రైతులకు మరింత మెరుగైన ధర లభించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు 117 వేలాలు పూర్తయ్యాయని, సుమారు 60 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు జరిగిందని, ప్రస్తుతం సగటు ధర కిలోకు సుమారు రూ.210 వద్ద కొనసాగుతోందని అధికారులు మంత్రికి వివరించారు. ఇటీవల రోజుల్లో కొనుగోళ్లు వేగం పుంజుకుని రోజుకు సగటున 1.5 నుంచి 2 మిలియన్ కిలోల వరకు అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. అదే సమయంలో నో-బిడ్ శాతం క్రమంగా తగ్గుతూ రావడం రైతులకు ఊరటనిచ్చే పరిణామమని మంత్రి పేర్కొన్నారు. పొగాకు రైతుల ప్రయోజనాలే ప్రాధాన్యంగా కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. పొగాకు కొనుగోలు కంపెనీలు, ట్రేడర్లతో మరోసారి చర్చించి కొనుగోళ్ల పరిమాణాన్ని పెంచాలని, 'నో-బిడ్స్'ను మరింత తగ్గించాలని పొగాకు బోర్డు అధికారులకు సూచించారు.



ముఖ్యంగా రైతులకు లభిస్తున్న సగటు ధర మరింత పెరిగేలా కంపెనీలు, ట్రేడర్లతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పొగాకు రైతులు ఇబ్బందులు పడకుండా వేలాలు, కొనుగోళ్ల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు మెరుగైన ధర దక్కేలా పొగాకు బోర్డు, కొనుగోలు కంపెనీలు, ట్రేడర్లతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

బీజేపీ నూతన కార్యవర్గానికి పవన్ శుభాకాంక్షలు

అమరావతి, ఆంధ్రప్రభ: బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులైన దగ్గుబాటి పురందేశ్వరి, రాం మాధవ్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయిలో బీజేపీకి సంబం ధించిన అన్ని విభాగాలకు సంయుక్త సమన్వయ కర్తగా ఎంపికైన విష్ణువర్ధన్ రెడ్డికి అభినందనలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో వీరికి అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తారని జనసేనాని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ నూతన జాతీయ కార్యవర్గానికి ఎంపికైన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉప ముఖ్యమంత్రి కార్యాలయం మంగళవారం ప్రకటన విడుదల చేసింది. ప్రధాని మోడీ మార్గదర్శకత్వంలో, పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో దేశాభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు.

నారీశక్తికి నిర్మాలా సీతారామన్ ప్రయాణం ప్రతీక

నిర్మలా సీతారామన్‌కు పవన్ జన్మదిన శుభాకాంక్షలు

అమరావతి, ఆంధ్రప్రభ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరంగా అత్యధిక కాలం కేంద్ర ఆర్థిక మంత్రిగా కొనసాగుతున్న నిర్మలా సీతారామన్ నాయకత్వం దేశ ఆర్థిక ప్రస్థానాన్ని బలోపేతం చేసిందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తరుణంలో ఆమె ప్రస్థానం నారీశక్తికి ప్రతీకగా నిలుస్తోందని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంగళవారం ట్వీట్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ఆర్థిక వృద్ధికి నిర్మలా సీతారామన్ అందిస్తున్న సహకారం, నిబద్ధతను పవన్ కళ్యాణ్ మెచ్చుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ఆమె చూపుతున్న చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో నిర్మలా సీతారామన్‌కు సంపూర్ణ ఆరోగ్యం, శక్తి, దీర్ఘాయువు కలగాలని ఆకాంక్షించారు.

ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించాలి

రవాణా మంత్రి మండిపల్లి కోన శశిధర్‌కు సూచన

అమరావతి, ఆంధ్రప్రభ: ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అం దించేందుకు కృషి చేయాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కోన శశిధర్ కు సూచించారు.

మంత్రి మండిపల్లిని కోన శశిధర్ మంగళవారం సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.మంత్రి మండిపల్లితో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా రవాణా శాఖ కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శశిధర్ కి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. శాఖకు సంబంధించిన పలు అంశాలు, చేపట్టా ల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు.

రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి మండిపల్లి .కోన కు. సూచించారు.

ప్రయివేటు వర్సిటీల్లో ఇంజనీరింగ్ ప్రభుత్వ కోటా సీట్ల భర్తీకి అనుమతి

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని ప్రైవేట్ వర్సిటీలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రభుత్వ కోటా సీట్ల భర్తీకి ఉత్తర్వులు జారీ అయ్యాయి. గుంటూరులోని చలపతి యూనివర్సిటీ, భీమవరంలోని విష్ణు మహిళా యూనివర్సిటీలలో వివిధ ఇంజినీరింగ్ కోర్సులకు సంబంధించిన ప్రభుత్వ కోటా సీట్ల భర్తీకి ఉన్నత విద్యా శాఖ అనుమతినిచ్చింది. చలపతి యూనివర్సిటీకి 1344, విష్ణు యూనివర్సిటీకి735 సీట్లు మంజూరు చేసింది. కొత్త ప్రైవేట్ యూనివర్సిటీలలో కన్వీనర్ కోటా (35 శాతం) ఫీజు ఖరారు అయ్యే వరకు ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలకు సంబంధించి గతంలో నిర్ణయించిన రూ. 47,000 తాత్కాలిక బేస్ ఫీజు వర్తిస్తుందని, ఏపీహెచ్ఈఎఫ్ఆర్ఎంసీ తుది నిర్ణయం ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

జోగి రమేష్ ముందస్తు బెయిల్‌పై తీర్పు 21కి వాయిదా

అమరావతి, ఆంధ్రప్రభ: వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ ముందస్తు బెయిల్‌పై ఇరువర్గాల వాదనలు ముగిశాయి. దీంతో తీర్పు నిమిత్తం ఈనెల 21కి న్యాయమూర్తి వాయిదా వేసింది. జోగి రమేష్ కుటుంబం తనపై అదనపు వరకట్నం, చీటింగ్, హత్యాయత్నానికి పాల్పడ్డారంటూ ఆయన కోడలు మేఘన ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో జోగి రమేష్, జోగి రాము, సోదరి రమా సహా 11 మంది కుటుంబసభ్యులను నిందితులుగా చేర్చుతూ పోలీసులు హత్యాయత్నం, గృహహింస, వరకట్న నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. దీనిపై తమను అరెస్టు నుండి రక్షణ కోరుతూ జోగి రమేష్ కుటుంబం విజయవాడలోని మహిళా సెషన్స్ కోర్టులో పిటీషన్లు దాఖలు చేశారు. దీనిపై మంగళవారం ప్రాసిక్యూషన్ తరపున న్యాయవాది కిలారు బెనర్జీ వాదనలు వినిపిస్తూ జోగి రమేష్‌పై ఇప్పటివరకు 60కి పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఐపిసి సెక్షన్ 353 క్రింద అధికారులను విధి నిర్వహణలో బెదిరించినట్లు తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని న్యాయమూర్తికి తెలిపారు. అలాగే ఐపిసి సెక్షన్ 307 కింద మేఘనను హత్యచేసేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. సెక్షన్ 420 కింద మేఘనను చీటింగ్ చేసి ఉద్దేశ్యపూర్వకంగా మతం మార్చేందుకు ప్రయత్నించారని, సెక్షన్ 498ఎ క్రింద అదనపు వరకట్నం, కారు కావాలని ఆమెను ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. డిఫెన్స్ తరపున న్యాయవాది చోడిశెట్టి మన్మధరావు వాదనలు వినిపిస్తూ జోగి రమేష్‌పై కక్షపూరితంగా పెట్టిన కేసులే గానీ, ఏ కేసులోను శిక్ష విధింపబడలేదన్నారు. ఈ కేసులో మేఘనను హత్యాయత్నానికి పాల్పడ్డారన్నది కేవలం అభియోగం మాత్రమేనని ఇందులో సరైన ఆధారాలు లేవన్నారు.

వరకట్న వేధింపులకు పాల్పడినట్టు కూడా ఎటువంటి ఆధారాలు లేవ న్నారు. పలు కోర్టులు ఇచ్చిన తీర్పులను ఈ సం దర్భంగా న్యాయమూర్తికి వివరించారు. మేఘన ను మతమార్పిడి చేసేందుకు కుటుంబసభ్యులు బలవంతం చేయలేదని, ఆమెను స్వేచ్ఛగా హిందూ మతసాంప్రదాయాల ప్రకారం ఉండేందుకు వదిలేశారని, ఆమె శ్రీకాళహస్తి దేవస్థానానికి వెళ్లినట్లు ఒప్పుకున్నదని న్యాయ మూర్తి దృష్టికి తెచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును ఈనెల 21వ తేదీకి వాయిదా వేశారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని సమ్మిళితం చేస్తూ..

కొనసాగుతున్న ఇంటింటికీ 'తెదేపా- 2026'

అమరావతి, ఆంధ్రప్రభ: కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన ''ఇంటింటికీ తెలుగుదేశం - 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం'' కార్యక్రమం 23వ రోజూ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా సాగింది. మంగళవారం పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా 2.51 లక్షల కుటుంబాలను నేరుగా కలిసి మాట్లాడాయి. దీంతో ఇప్పటివరకు సందర్శించిన ఇళ్ల సంఖ్య 66.72 లక్షలకు చేరింది. ప్రభు త్వానికి, ప్రజ లకు మధ్య ప్రత్యక్ష వారధిగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి సర్కారు అందిస్తున్న ప్రయోజనాలు, మౌలిక వసతుల కల్పనపై అవగాహన కల్పిస్తున్నారు. అదే సమయంలో స్థానిక అవసరాలు, సమస్యలు, ప్రజల అభిప్రాయాలను నేరుగా సేకరిస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి వస్తున్న ఈ ఫీడ్‌బ్యాక్‌ను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికగా 'ఇంటింటికీ తెదేపా-2026' వేగంగా ముందుకు సాగుతోంది.

మట్టికుప్పలో శవాలు,పుర్రెలు

దర్యాప్తు చేపట్టిన పోలీసులు



విశాఖపట్నం, ఆంధ్రప్రభ : గాజువాక పోలీస్‌స్టేషన్ పరిధిలోని షీలానగర్ జంక్షన్‌లో రోడ్డు విస్తరణ పనుల సందర్భంగా మట్టికుప్పలో నాలుగు కుళ్లిపోయిన మృతదేహాలు, తొమ్మిది మానవ పుర్రెలు బయటపడటంతో కలకలం రేగింది. జేసీబీతో మట్టిని సమం చేస్తుండ గా దుర్వాసన రావడంతో తవ్వగా ఈ అవశేషాలు వెలుగుచూశాయి. శవాలతో పాటు పాత బొంతలు, తలగడలు, గుడ్డలు, పూలమాలలు కూడా లభించ డంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో డంపర్ లారీలో మట్టితో పాటు వీటిని తీసుకొచ్చి పడేసి ఉంటారని అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. సమాచారం అందుకున్న గాజువాక పోలీసులు, క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రాథమికంగా ఇవి ఇటీవల జరిగిన హత్యలకు సంబంధించినవి కాకుండా, శ్మశానవాటిక లేదా పాత సమాధుల ప్రాంతం నుంచి మట్టితో పాటు తరలివచ్చిన అవశేషాలు అయి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. బయటపడిన మృతదేహాలు, పుర్రెలను పోస్టుమార్టం, శా00య పరీక్షల కోసం కేజీహెచ్‌కు తరలించారు. మట్టిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారు, డంపర్ లారీ, కాంట్రాక్టర్ వివరాలపై సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



MANAPPURAM FINANCE LTD.

వేలం నోటీసు

CIN : L65910KL1992PLC006623
Registered Office: W - 4/ 638A, Manappuram House, P.O. Valapad, Thrissur - 680 567, Kerala, India

ప్రజలకు సాధారణంగా మరియు తనఖాపెట్టినవాళ్ళకు ప్రత్యేకంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ కింద తెలియజేయబడిన అకౌంట్‌లలో తాకట్టుపెట్టిన బంగారం ఆభరణాలకు 16.09.2026 న ఈ క్రింద ఇవ్వబడిన మా శాఖల యందు ఉదయం 10 గంటల నుంచి బహిరంగ వేలం నిర్వహించాలని ప్రతిపాదించడమైనది. రిజిస్టర్డు లేఖల ద్వారా కోరినప్పటికీ రుణం చెల్లించడంలో విఫలమైన కస్టమర్‌లకు చెందిన బంగారం ఆభరణాలను మేము వేలంవేస్తున్నాము. వేలంవేయని వస్తువులను మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే మరొక తేదీన వేలం వేయడం జరుగుతుంది. వేడిక లేదా తేదీలో (ఏదైనా ఉంటే) మార్పులు ఉంటే మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే వేలం కేంద్రంలో మరియు వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం జరుగుతుంది.

తాకట్టుల జాబితా:

చిత్తూరు, అకరమ్‌పల్లి, 0119200700039837, 9912, 1146, 1154, 1170, 1180, 1204, 1209, 1221, 1223, 1234, 1238, 1243, 0119200730033118, 3124, 3144, 3151, 3160, 3163, 3169, 3170, 3175, 3182, 3183, 3184, 3187, 3192, 3204, 3206, 3207, 3208, 3211, 3221, 3232, 3233, 3235, 3239, 3241, 3259, 3262, 3263, 3267, 3268, 3270, 3271, 3272, 3278, 3280, 3284, 3287, 3289, 3295, 3296, 3302, 3303, 3312, 3318, 3326, 3337, 3339, 3340, 3358, 3366, 3369, అన్నమయ్య సెంటర్, 0113530700045131, 5169, 5195, 6566, 6567, 6573, 6576, 6581, 6587, 6590, 6602, 6611, 6631, 6639, 6651, 6652, 6706, 6708, 0113530730025252, 7475, 7483, 7484, 7492, 7523, 7559, 7563, 7564, 7569, 7571, 7575, 7579, 7586, 7587, 7588, 7590, 7591, 7621, 7641, 7646, 7649, 7652, 7653, 7654, 7655, 7660, 7670, 7673, 7675, 7683, 7692, 7695, 7696, 7709, 7712, 7713, 7716, 7718, 7729, 7734, 7750, 7755, 0251, 0253, అవెన్యూ రోడ్డు, మదనపల్లి, 0104010700830980, 1061, 1394, 1405, 1496, 1498, 1512, 1601, 1609, 1628, 3602, 3624, 3629, 3633, 3643, 3647, 3652, 3655, 3659, 3661, 3665, 3678, 3686, 3696, 3707, 3708, 3713, 3729, 3733, 3739, 3755, 3768, 3790, 3791, 3793, 3800, 3803, 3804, 3814, 4154, 0104010730024109, 4509, 4533, 4573, 3779, 3950, 3986, 3989, 3994, 4005, 4007, 4014, 4018, 4019, 4020, 4021, 4024, 4033, 4038, 4041, 4046, 4050, 4051, 4054, 4060, 4068, 4069, 4072, 4074, 4076, 4077, 4078, 4086, 4087, 4098, 4131, 4133, 4134, 4139, 4143, 4149, 4152, 4155, 4164, 4167, 4168, 4169, 4172, 4173, 4174, 4175, 4176, 4177, 4178, 4180, 4187, 4188, 4195, 4197, 4201, 4202, 4203, 4204, 4205, 4210, 4220, 4228, 4229, 4233, 4237, 4238, 4241, 4245, 4249, 4250, 4252, 4255, 4256, 4258, 4261, 4264, 4268, 4272, 4286, 4296, 4301, 4308, 4310, 4313, 4315, 4322, 4324, 4325, 4326, 4327, 4331, 4340, 0137, 0143, బి.పి. అగ్రహారం, శ్రీకాళహస్తి, 0119370700030528, 0763, 0770, 0781, 0797, 0805, 0807, 0817, 0820, 0821, 0834, 0119370730011878, 1887, 1888, 1889, 1890, 1891, 1893, 1896, 1897, 1898, 1904, 1905, 1912, 1918, 0104, చంద్రగిరి, 0133080700017648, 7652, 7653, 7656, 7660, 7677, 7682, 7685, 7688, 7691, 7699, 7700, 0133080730010898, 0899, 0904, 0905, 0909, 0916, 0917, 0918, 0919, 0920, 0921, 0922, 0923, 0925, 0926, 0927, 0142, 0145, 0147, చిత్తూరు, ఎ.పి., 0125580700039458, 0753, 1033, 1671, 1846, 1847, 1907, 1924, 3102, 3109, 3115, 3117, 3125, 3126, 3127, 3128, 3139, 3146, 3147, 3149, 3153, 3156, 3172, 3174, 3182, 3183, 3200, 3207, 3208, 3212, 0125580730011735, 7761, 8443, 8601, 8607, 8613, 8614, 8621, 8623, 8624, 8625, 8626, 8627, 8628, 8629, 8631, 8633, 8634, 8637, 8654, 8657, 8662, 8666, 8668, 8672, 8675, 8680, 8681, 8687, 8688, 8690, 8691, 8692, 8693, 8695, 8700, 8707, 8713, 8715, 8717, 8718, 8720, 8736, 8737, 8740, 8747, 8749, 8752, 8753, 8759, 0244, 0247, సీటీఎం రోడ్డు, మదనపల్లి, 0132840700041207, 1249, 1262, 1279, 1281, 1326, 1361, 1362, 1393, 3031, 3056, 3076, 3105, 3107, 3114, 3115, 3116, 3131, 3137, 3152, 3156, 3173, 3174, 3176, 3192, 0132840730013254, 3260, 0650, 0702, 0708, 0709, 0710, 0712, 0716, 0719, 0725, 0743, 0770, 0776, 0788, 0796, 0801, 0806, 0810, 0814, 0820, 0822, 0825, 0826, 0828, 0830, 0831, 0834, 0835, 0836, 0837, 0838, 0839, 0841, 0844, 0845, 0846, 0847, 0848, 0849, 0852, 0853, 0854, 0860, 0865, 0876, 0877, 0882, 0887, 0899, 0903, 0907, 0910, 0911, 0912, 0914, 0918, 0921, 0922, 0930, 0931, 0932, 0933, 0939, 0941, 0945, 0960, 0961, 0968, గోగుల్ సర్కిల్, పుంగనూరు, 0127900700042225, 2228, 2237, 2238, 2239, 2246, 2259, 2264, 2279, 2286, 2297, 2305, 2313, 2318, 2321, 2331, 2334, 0127900730020785, 0787, 0800, 0801, 0803, 0804, 0806, 0815, 0816, 0817, 0820, 0823, 0827, 0832, 0834, 0847, 0858, 0874, 0878, 0880, 0881, 0882, 0883, 0885, 0888, 0891, 0894, 0897, 0905, 0908, 0909, 0917, 0921, 0934, 0936, 0946, 0949, 0954, 0955, 0958, 0971, 0143, 0144, గ్రీన్‌పేట, 0106490700068075, 8078, 8087, 8092, 8101, 8108, 8115, 8122, 8123, 8124, 8136, 8141, 8145, 8149, 8161, 8164, 8171, 8177, 8179, 8184, 8188, 8200, 8202, 8205, 8220, 8233, 0106490730020281, 6147, 6163, 6165, 6172, 6182, 6183, 6189, 6194, 6195, 6200, 6204, 6216, 6220, 6228, 6232, 6233, 6234, 6235, 6238, 6242, 6243, 6260, 6261, 6262, 6263, 6264, 6266, 6268, 6272, 6273, 6274, 6278, 6294, 6296, 6298, 6301, 6304, 6309, 6315, 6316, 0262, కె. ఆర్. పల్లి, చిత్తూరు, 0127850700036806, 6822, 6823, 6824, 6831, 6844, 6852, 6855, 6858, 6860, 6862, 6870, 6877, 6881, 6883, 6886, 6889, 6900, 6908, 6910, 6912, 6914, 6916, 6925, 6926, 6930, 6934, 6942, 6943, 6947, 6967, 6970, 6974, 6978, 6985, 6986, 6991, 6992, 7304, 7336, 0127850730022522, 2537, 2539, 2542, 2547, 2551, 2553, 2578, 2583, 2585, 2586, 2595, 2597, 2598, 2599, 2600, 2614, 2622, 2626, 2628, 2631, 2640, 2646, 2647, 2650, 2654, 2656, 2659, 2661, 2663, 2664, 2665, 2666, 2667, 2673, 2675, 2677, 2678, 2684, 2685, 2690, 2693, 2697, 2701, 2706, 2709, 2722, 2731, 2734, 2739, 2740, 2742, 2748, 2750, 2751, 2754, 2763, 2764, 2765, 2766, 2770, 2781, 2784, 2789, 2791, 0318, 0319, మదనపల్లి రోడ్డు, పలమనేరు, 0133140700029993, 0006, 0010, 0021, 0032, 0043, 0061, 0068, 0070, 0079, 0133140730012505, 2514, 2521, 2528, 2531, 2532, 2533, 2534, 2544, 2547, 2551, 2552, 2560, 2568, 2569, 2574, 2575, 2577, 2582, 2583, 2601, 2606, 2611, 2612, 2631, 2633, 2635, 2641, 2642, 0252, 0259, 0261, 0262, మదనపల్లి, 0118700700069473, 9852, 9874, 9898, 9907, 9984, 9998, 1549, 1552, 1569, 1573, 1582, 1596, 1597, 1610, 1615, 1617, 1624, 1629, 1636, 1649, 1653, 1656, 1660, 1662, 1667, 1669, 1676, 1677, 1679, 1684, 1686, 1687, 1688, 1693, 1705, 0118700730017896, 7898, 6174, 6203, 6204, 6206, 6210, 6212, 6216, 6218, 6226, 6227, 6230, 6233, 6240, 6243, 6244, 6252, 6262, 6265, 6267, 6280, 6287, 6291, 6292, 6293, 6294, 6295, 6296, 6297, 6298, 6299, 6302, 6303, 6304, 6305, 6306, 6307, 6312, 6313, 6314, 6315, 6318, 6319, 6322, 6323, 6324, 6325, 6326, 6339, 6340, 6350, 6361, 6362, 6367, 6368, 6369, 6373, 6381, 6383, 6384, 6390, 6391, 6393, 6400, 6411, 6436, 6437, 6438, 0154, మరియమ్మన్ టెంపుల్ స్ట్రీట్, పలమనేరు, 0127660700031665, 1692, 1708, 2565, 2574, 2581, 2594, 2596, 2597, 2605, 2609, 2612, 2614, 2617, 2618, 2629, 2637, 2662, 0127660730010404, 1288, 1307, 1308, 1309, 1314, 1317, 1321, 1322, 1323, 1324, 1327, 1328, 1329, 1330, 1339, 1340, 1345, 1347, 1349, 1351, 1352, 1353, 1354, 1361, 1362, 1364, 1370, 1371, 1375, 0286, 0291, 0293, నగరి, 0119410700025519, 6362, 6364, 6374, 6384, 6399, 6400, 6401, 6403, 6416, 6418, 6425, 0119410730015945, 5949, 5953, 5954, 5955, 5959, 5962, 5963, 5974, 5977, 5980, 5981, 5988, 5992, 5993, 5994, 5996, 5997, 5999, 6002, 6005, 6009, 6012, 6019, 6021, 6028, 6031, 6032, 6156, నగరి స్ట్రీట్, శ్రీకాళహస్తి, 0121020700028240, 8244, 8257, 8264, 8270, 8278, 8286, 8307, 0121020730006490, 8591, 8593, 8606, 8610, 8614, 8617, 8621, 8626, 8627, 8628, 8638, 8639, 8643, 8653, 8654, 0102, పలమనేరు, 0104240700755289, 5955, 6407, 7774, 7775, 7777, 7788, 7796, 7804, 7816, 7832, 7834, 7837, 7847, 7857, 7858, 7865, 7869, 7871, 0104240730009700, 1115, 4300, 4303, 4304, 4311, 4312, 4313, 4318, 4324, 4329, 4333, 4335, 4336, 4337, 4339, 4341, 4342, 4343, 4345, 4349, 4350, 4358, 4367, 4368, 4377, 4381, 4383, 4393, 4394, 4396, 4397, 4410, 0258, 0263, పీలేరు, 0135700700019177, 9185, 9186, 9213, 9216, 9219, 9225, 9227, 9228, 9233, 9239, 0135700730018446, 8915, 8922, 8923, 8924, 8925, 8926, 8927, 8930, 8931, 8933, 8940, 8941, 8942, 8944, 8954, 8965, 8968, 8976, 8977, 8979, 8980, 8988, 8989, 8990, 8991, 9000, 9003, 9004, 9011, 9022, 9023, 9024, 9035, 9043, 9045, 9058, 0266, 0268, 0272, పుంగనూరు రోడ్డు, మదనపల్లి, 0133190700026286, 6295, 6298, 6299, 6306, 6309, 6319, 6340, 6343, 6344, 6348, 6350, 6364, 6383, 6393, 6402, 6403, 6405, 6474, 0133190730010893, 1193, 1209, 1221, 7377, 7392, 7396, 7397, 7398, 7399, 7400, 7401, 7402, 7414, 7419, 7421, 7430, 7433, 7448, 7451, 7452, 7453, 7454, 7456, 7459, 7461, 7470, 7474, 7475, 7479, 7485, 7486, 7491, 7492, 7494, 7496, 7497, 7498, 7499, 7504, 7508, 7510, 7517, 7518, 7527, 7528, 7529, 7530, 7553, 7554, 7562, 7564, 7568, 7572, 7576, 7577, 7580, 7581, 7589, 7611, 7613, 0133, ప్రకాశం రోడ్డు, తిరుపతి, 0123850700021145, 1173, 1179, 1187, 1189, 1196, 1200, 1205, 1211, 0123850730015202, 5205, 5206, 5209, 5210, 5215, 5223, 5235, 5239, 5240, 5244, 5245, 5246, 5254, 5255, 5256, 5258, 5259, 5264, 5265, 5268, 5269, 5275, 5280, పుంగనూరు, 0119330700059478, 1402, 1403, 1433, 1437, 1458, 1461, 1463, 1473, 1498, 1571, 1572, 0119330730014185, 4222, 9386, 9433, 9437, 9449, 9456, 9457, 9460, 9461, 9463, 9465, 9466, 9467, 9468, 9472, 9481, 9491, 9492, 9493, 9497, 9510, 9524, 9525, 9526, 9530, 9531, 9532, 9534, 9544, 9567, 9573, 9576, 9579, 9599, 9603, 0206, పుత్తూరు-ఆంధ్రప్రదేశ్, 0119980700028818, 8841, 8845, 8862, 8866, 8867, 8868, 8871, 8881, 8892, 8896, 8901, 8902, 8903, 0119980730015568, 5571, 5582, 5583, 5584, 5588, 5593, 5596, 5621, 5623, 5625, 5629, 5630, 5632, 5633, 5636, 5637, 5639, 5648, 5658, 5659, 5662, ఆర్.సి.రోడ్డు, తిరుపతి, 0101610700748932, 9726, 9729, 9741, 9747, 9749, 9755, 9759, 9768, 9771, 9772, 9773, 9778, 9781, 9793, 0101610730010918, 1802, 6000, 6026, 6027, 6028, 6029, 6030, 6031, 6032, 6034, 6038, 6041, 6070, 6077, 6087, 6088, 6096, 6102, 6103, 6104, 6114, 6116, 6117, 6121, 6122, 6130, 6131, 6132, 6133, 6134, 6135, 6136, 6138, సిల్క్ టౌన్, మదనపల్లి, 0128930700074376, 4768, 4781, 4782, 5006, 5040, 7402, 7416, 7423, 7427, 7438, 7464, 7467, 7475, 7480, 7487, 7513, 7517, 7522, 7526, 7528, 7530, 7536, 7539, 7552, 7557, 7559, 7569, 7580, 7585, 7588, 7589, 7590, 7605, 7619, 7627, 7633, 0128930730025897, 6021, 6065, 9766, 6422, 7941, 7952, 7955, 7972, 7992, 8010, 8011, 8013, 8015, 8017, 8018, 8020, 8021, 8023, 8024, 8028, 8032, 8033, 8034, 8035, 8038, 8041, 8043, 8045, 8057